నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 8, డిసెంబర్ 2024 పేజీలు: 04



## రోడ్డు ప్రమాదం

- వ్యక్తికి గాయాలు
- గుంతల మయంగా మారిన రాయన్నపేట కలకోట రోడ్డు
- ప్రమాదకరంగా మారిన కలకోట రాయన్నపేట రోడ్డు
- కొంచెం అదుపుతప్పినా.. వాగులో పడే ప్రమాదం..
- టిప్పర్ లారీలు అధిక లోడ్ తో వెళ్ళటమే ప్రధాన కారణం
- అతివేగంగా ప్రయాణిస్తున్న టిప్పర్ లారీలు
- రోడ్డుకు రావాలంటే భయపడుతున్న కలకోట గ్రామ ప్రజలు

5వ పేజీలో..





## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

- రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు
- రాయపర్తి మండల విద్యుత్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, రాయపర్తి: రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించిన మండల విద్యుత్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల వారిగా రైతుల విచారించి, సమస్యలు అడిగి తెలుసుకొని,సత్వరమే పరిష్కరించాలని సంబంధిత మిగతా 2లో..

## నల్లమల్ల వాసికి డాక్టరేట్ పట్టా

- ఘనంగా సన్మానించిన కళాశాల సిబ్బంది





2వ పేజీలో..

# చెరువులోకి దూసుకెళ్లిన కారు

## ఐదుగురు యువకుల మృత్యువాత



నేటి ఫోకస్ న్యూస్, డిసెంబర్ 7:

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈరోజు ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతి వేగం, పొగ మంచు ఐదుగురు యువకుల ప్రాణాలను మింగేసింది. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారు చెరు వులో మునిగిపోవడంతో ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరు కున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈత రాకపోవడంతో ఐదు గురు మృతి మిగతా 2లో..



# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారం, ప్రభుత్వం అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులను అధికారులు ఇబ్బంది పడితే, చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు,ఓవర్ లోడ్ లాంటి సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయమైన విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించారు,రైతులకు ఎలాంటి సమస్యలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని, వ్యవసాయ భోరు బావుల దగ్గర ప్రమాదకార%శీ%గా వున్నా, విద్యుత్ వైర్లు,కరే%శీ%టు స్తంభాలను పునరుద్ధరించాలి అని అధికారులకు తెలిపారు,ప్రజా ప్రభుత్వం రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే, రైతు



రుణమాఫీ,బోనస్ లాంటి పథకాలతో రైతు పక్షపాతిగా నిలిచిందని తెలిపారు.ఎమ్మెల్యే వెంట బివర్ధన్నపేట ఎడి నటరాజ్, ఏఈ తరుణ్, సబ్బింజనేర్ విక్రమ్, ముజఫర్, బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మరియు ముఖ్య నాయకులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపిక

**సత్తుపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 7:**

23-11-2024 నుంచి 25-11-2024 వరకు రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్ 19 స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన మహిళా కబడ్డీ పోటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించి జాతీయస్థాయికి బదవత్ నాగమణి ఎప్పికై 07-12-2024 నుండి 11-12-2024 వరకు హర్యానాలోని, భీవని లో జరిగే 68వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు పాల్గొంటున్నట్లు రంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ భీక్య నాయక్ తెలిపారు అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్జీఎఫ్ అండర్ 19 జిల్లా సెక్రెటరీ మోస సార్ మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా బదవాత్ నాగమణి విరాన్న, గైగోలపల్లి గ్రా,, కూసుమంచి మండలంకు చెందిన నాగమణి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల సత్తుపల్లి జూనియర్ కాలేజ్ లో ద్వితీయ సంవత్సరం చదువుతు క్రీడలకు ఆసక్తి చూపేధని ప్రిన్సిపాల్ అనిత, పిడి నందిని, కల్పన పేర్కొన్నారు. అదేవిధంగా నాగమణి కు శిక్షణ ఇచ్చిన కోచ్ ప్రేమ్ చంద్ కు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయస్థాయిలో కూడా రాష్ట్రం తరఫున మంచి క్రీడను ప్రదర్శించి తెలంగాణ రాష్ట్రానికి మంచి బహుమతులు తేవాలని ఆకాంక్షించారు.




## సైనికుల త్యాగాలే మన జీవితాలు

- ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్మీ ఫ్లాగ్ డే నిర్వహణ
- సైనికులు,వారి కుటుంబాల త్యాగ నిరతిని కొనియాడిన విద్యార్థినులు
- పాల్గొన్న ఛైర్మన్ డా.కాటేపల్లి నవీన్ బాబు, అకడమిక్ డైరక్టర్ అట్లూరి వెంకటరమణ, ప్రిన్సిపాల్ డా.గోపాల్

**ఖమ్మం రూరల్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 7:**

ప్రియదర్శిని కళాశాలలో అమరవీరుల స్మారకార్థం, సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా నిధుల సేకరణ. స్థానిక ఖమ్మం ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేడు డిసెంబర్ 7 సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా దేశ రక్షణలో ప్రాణాలర్పిస్తున్న సైనిక దళాల సభ్యులకు మద్దతుగా అభిమానానికి ప్రతీకగా సాయుధ దళాల సిబ్బంది మరియు వారి కుటుంబ శ్రేయస్సు కోసం నిధుల సేకరణను యూనిట్ నిర్వహించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ పౌరులు ఈ నిర్దిష్ట రోజున రక్షణ దళాలు మరియు వారి కుటుంబాల పట్ల తమ అభిమానాన్ని చూపించే అవకాశం వచ్చిందని, మాజీ సర్వీస్ సభ్యులు యుద్ధ వితంతువులు మరియు వారిపై ఆధారపడిన వారి పరిస్థితి ఈరోజు ఇచ్చే విరాళాల ద్వారా నేరుగా మెరుగుపడుతుందని, ఇది సైనిక సభ్యులు, పౌరుల మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుందని, ఐక్యత దేశభక్తి భావనను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ.. సాయుధ దళాల పతాక దినోత్సవం యొక్క ప్రాముఖ్యత పౌరులు మరియు సైన్యాన్ని ఏకం చేసే సామర్థ్యంతో కనిపిస్తుందని దేశభక్తి మరియు ప్రశంశల సంబంధాన్ని పెంచుతుందని సైనికుల త్యాగాలను స్మరించుకునే రోజు సైనిక సిబ్బంది, వారి కుటుంబాల శ్రేయస్సు కోసం నిధులు సేకరించే రోజని, యువతలో దేశభక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహించాలని 1949 ఆగస్టు 28న అప్పటి భారత రక్షణ మంత్రి నేతృత్వంలో నిర్మించిన కమిటీ నిర్ణయం తీసుకుందని, ఈరోజు భారత సైన్యం వైమానిక దళం నౌకాదళం మరియు ఇతర సాయుధ దళాలలో ఉన్న సేవలందిస్తున్న సైనికుల త్యాగాలను హైలైట్ చేయడమే కాకుండా సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమాన్ని నిర్ధారించడం ద్వారా స్పష్టమైన ప్రభావాన్ని సృష్టిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శివ రామకృష్ణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు

## చెరువులోకి దూసుకెళ్లిన కారు

(మొదటిపేజీ తరువాయి..)

చెందినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటన ఈరోజు ఉద యం తెల్లవారు జాము న జరిగినట్టు తెలుస్తుంది. హైదరాబాద్ హయత్ నగర్ ఆర్టీసీ కాలనీకి చెందిన ఆరుగురు యువకులు హర్ష, దినేశ్, వంశీ, బాలు, వినయ్, మణికంఠలు హైదరాబాదు నుండి వలి గొండలో పార్టీ చేసుకు నేందుకు తెల్లవారుజామున హైదరాబాదు నుండి బయలుదేరారు. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. తెల్లవారు జామున పొగ మంచు ఉండడంతో పాటు చెరువు వద్ద మూల మలుపు కూడా ఉండ డంతో పొగ మంచుతో రోడ్డు కనిపించక పోవడంతో కారు అదుపుతప్పి చెరువు లోకి దూసుకుపోయింది. యువకులు బయటకు వచ్చే ప్రయత్నం చేసిన ప్పటికీ ఈత రాకపోవ డంతో జల సమాధి అయ్యారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు యువకులు ఉన్నారు. అందులో ఈత వచ్చిన మణికంఠ యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఒడ్డుకు చేరుకున్న మణికంఠ 100 కు ఫోన్ చేశాడు. దీంతో పోలీసులు జలాల్ పూర్ గ్రామస్తులు చెరువు నుండి కారుతోపాటు యువకుల మృతదేహాలను వెలికి తీశారు. అయితే మణికంఠను చికిత్స కోసం హైదరాబాద్ కు పోలీసులు తరలించారు. మృతదే హాలను పోస్టుమార్టం కోసం భువనగిరి ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదం..

**నేటి ఫోకస్ న్యూస్, బోనకల్లు మాగి ముఖేష్:**

బోనకల్ మండలం కలకోట గ్రామంలో రాళ్లవాగు సమీపంలో అత్యంత దారుణంగా రోడ్డు గుంటలు ఏర్పడడం వలన ఈరోజు రాత్రి 7:00కి కలకోట గ్రామానికి చెందిన తోటపల్లి చిరంజీవి ఎలక్ట్రిషన్ రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. కొంచెం అదుపు తప్పిన వాగులో పడాల్సిందే . ఇలాంటి ప్రమాదాలు అధికం కాకముందే తక్షణమే మరమ్మ తులు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలకోట గ్రామ ప్రజలు అధికారులు కోరు తున్నారు. రాత్రి వేళలో అధిక లోడ్లతో టిప్పర్ లారీలు అత్యంత ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నాయి అదేవిధంగా దుమ్ము అధికంగా గాలి పైకి లేస్తూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. దుమ్ము వలన ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారు. తక్షణమే అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## నల్లమల్ల వాసికి డాక్టరేట్ పట్టా

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–డిసెంబర్ 7:**

అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో ఉన్న టువంటి శ్రీ ఉమామహేశ్వరీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అతిథి అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్నటువంటి ఉప్పునుంతల శివకుమార్ కి పీహెచ్డీ అవార్డు పొందినందుకు కళాశాల ప్రిన్సిపాల్ అయిన రవి పరంగి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రాజస్థాన్లోని సన్ రైస్ విశ్వవిద్యాలయంలోని డాక్టర్ కృష్ణ దూబే ఆధ్వర్యంలో "ఎ స్టడీ ఆన్ ఎఫెక్ట్ ఆఫ్ ప్రైసింగ్ అండ్ గ్రేడింగ్ ఐపిఓ పర్ఫామెన్స్ ఇన్ ఇండియా అనే అంశం పైన పంపనంతల శివకుమార్ అతిథి అధ్యాపకులు కు డాక్టరేట్ పట్టా పొందినట్లు తెలిపారు. డాక్టరేట్ పట్టా పొందడం వల్ల నల్లమల్ల ప్రాం తంలో ఉన్నటువంటి శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పేరు ప్రఖ్యాంతాలు తెచ్చినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూన్నారు అలాగే ఈ నల్లమల్ల ప్రాం తంలో ఉన్నటువంటి కళాశాల అభివృద్ధికి డాక్టరేట్ పట్టా పొందిన అధ్యాపకుల పాత్ర ప్రము ఖమైనదిగా తెలిపారు. కాబట్టి అన్ని కోర్సులో పిహెచ్డి పట్టా పొందిన అధ్యాపకులు ఉండడం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులైన డాక్టర్ ధూప్ సింగ్ లకావత్, డాక్టర్ కే అశోక్ కుమార్, డాక్టర్ జి లక్ష్మా గౌడ్ మరియు అధ్యాపకేతర సిబ్బంది వి నరసింహారావుగారు, బి నర్సింహులు, ఎం శివమ్మ, ఫర్జానా బేగం, ప్యారంద్ బీ, రేణుక, ఆంజనేయులు మరియు ప్రేమ్ నాయక్, కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందించారు.

## 12వ వార్డులో చెత్తబుట్టలు పంపిణీ

- పంపిణీ చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు

**సదాశివపేట టౌన్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి)–డిసెంబర్ 7:**

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు ప్రజలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన చేతుల మీదుగా మన తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా ఈరోజు సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు ప్రజలకు తడి చెత్తను మరియు పొడి చెత్తను సేకరించుటకు గాను ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వార్డు ప్రజలకు ప్రతి ఇంటికి రెండు డబ్బాలను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇండ్లలోని తడి మరియు పొడి చెత్తను వేరు చేసి ఈ రెండు డబ్బాలలో వేయాలని, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ఈ రెండు డబ్బాలను ఇచ్చినట్లయితే వారు కూడా వేరుగా తీసుకెళ్లడానికి వీలుంటుందని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శివ, నరేష్ మరియు వార్డు ప్రజలు సంగమేశ్వర్, ఫయాజ్, మాణిక్యం, సురేష్, శ్రీనివాస్, షకీల్, తాలెల్మా రాము, పరమదాసు, వెంకటేశం, సోమ శంకర్, మహిళలు సునిత, మల్లమ్మ, లక్ష్మి, సులోచన, అహల్య, తస్లీమ్, ఆర్. పి శారద, ఓ.బి అనిత, సోమ మొదలగు వారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు రాజారాం గౌడ్

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 7**

అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలం టిఆర్ఎస్ పార్టీ సింగిల్ విండో డైరెక్టర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజారాం గౌడ్ మరియు అదేవిధంగా మండల మాజీ ప్రధాన కార్యదర్శి బాల సాయిలు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు యొక్క వ్యవహార శైలి నచ్చక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి, అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు



వంశీకృష్ణ చేస్తున్న అభివృద్ధి పనులను మెచ్చుకొని వారి వెంటనే మేము ఉంటామంటూ టిఆర్ఎస్ పార్టీని రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ కానుక ఒప్పుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వారిద్దరిని కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలందరూ ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం,తిరుపతయ్య,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ ఆశ్రమ స్వాములకు ఆంజనేయ స్వామి అభిషేక విగ్రహం వితరణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 7**

అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో శ్రీరామ ఆశ్రమం నందు ఉంటున్న ఆంజనేయ స్వాముల భక్తుల కోసం వారు ప్రతినిత్యం నిర్వహించే పూజల,అభిషేకాలు కోసం కొమ్ము లక్ష్మీ పరమేశ్వర్ స్వాములు ఆంజనేయస్వామి అభిషేక ప్రతిమను దాతగా ఆంజనేయ స్వాముల గురు స్వాములైన సుంకరి లింగం స్వామికి ఆంజనేయ స్వామి అభిషేక విగ్రహాన్ని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సుంకరి బాలకృష్ణ స్వామి, సుంకరి నరేష్ స్వామి, సురేష్, శీలం సుధీర్ యాదవ్, గురు స్వామి లింగం, రామ్ చందర్,అర్జున్ , అజయ్, శేషరెడ్డి పాల్గొన్నారు.

# నాగర్ కర్నూలు జిల్లా విద్యాధికారిని కలిసిన విద్యార్థి సంఘం నాయకులు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 7**

నాగర్ కర్నూల్ జిల్లాకు నూతనంగా బాధ్యతలు తీసుకున్న జిల్లా విద్యాధికారి రమేష్ కు నాగర్ కర్నూలు జిల్లా ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూల బుకేతో శుభాభినందనలు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మరియు గురుకుల పాఠశాలలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు హనుమంతు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి దైవ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 07 భువనగిరి**



భువనగిరి పట్టణ శివారులోని ప్రముఖ వైష్ణవ స్వర్ణగిరి స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారినీ దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్న లిగౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమా%శీ%డ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందని,తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద వెంకటేశ్వర స్వామి ఆలయం స్వర్ణగిరి అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి పై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలకు రెట్టించిన ఉత్సాహంతో సేవ చేస్తానని తెలిపారు, నియోజకవర్గంలో పాడి పంటలు,ప్రజా ఆరోగ్యం బాగుండాలని కోరుకున్నట్లు, తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంట ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ప్రెస్ మిట్




**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ వామిని రఘుపతి ) డిసెంబర్ 7**

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి మందుల నాగరాజ్ గారు, పట్టణ అధ్యక్షులు ద్వారక రావి గారు, జిల్లా యువ మోర్చ అధ్యక్షులు ప్రవీణ్ , మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మినా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ %వీూ% గా రఘునందన్ రావు గారు గెలవగానే ఇచ్చిన హమ్మిల్లో ఒక్కొక్కటిగా నెరవేర్చుతు రఘునందన్ రావు ముందుకు సాగుతున్నారు. మొన్నటికి మొన్న ఇచ్చిన మాట ప్రకారం పఠాన్ చేరు వరకు మెట్రో రైల్ సాధించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోది గారిని ఒప్పించి సంగారెడ్డి జిల్లా కు నవోదయ పాఠశాల ఇప్పుడు ప్రకటించడం కూడా %వీూ% రఘునందన్ రావు మరియు బీజేపీ ఈ ప్రాంత విద్యర్థుల పట్ల వున్న చిత్త శుద్ధికి నిదర్శనం. అలాగే రాబోవు రోజుల్లో జహీరాబాద్ లో కూడా ఏకలవ్య పాఠశాల తీసుకురావడం కోసం %దీజ్రీూ% పార్టీ కృషి చేస్తోంది. మెదక్ పార్లమెంటు పరిధిలో సంగారెడ్డి మరియు పఠాన్ చేరు ప్రాంతాలు మాత్రమే వున్నప్పటికీ గెలిచిన సంవత్సర కాలం లోపే ఈ రెండు నియోజకవర్గాలకు ఇచ్చిన హామీ నెరవేర్చడం సంతోషకరం.. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం, సంవత్సర పాలన సంబరాలు చేస్తున్నారు అందులో భాగంగా దామోదర రాజనర్సింహ గారు విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తం అనడం నిజంగా హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో %టూ=% ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగా వున్నా దామోదర గారు ఈ ప్రాంతాన్ని ఏం అభివృద్ధి చేశారు అని అన్నారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో వైద్యా ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా దామోదర గారు ఈ జిల్లాలో ఏం ఒరగబెట్టారని బీజేపీ జిల్లా శాఖ తరపున అడుగుతున్నాం.. అలాగే రెండు శాఖల్లో విఫలమైన దామోదర రాజనర్సింహ గారు ప్రస్తుతం విద్య వైద్య రంగానికి పెద్దా పిట వేస్తా అనడం వారి విజ్ఞత కే వదిలేస్తున్నాం. గత సంవత్సర కాలంలో రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రిని నియమించకపోవడం వారికి ఈ రాష్ట్రంలో విద్య పట్ల వున్న చిత్త శుద్ధికి నిదర్శనం అని అన్నారు. అలాగే నిన్నా దామోదర రాజనర్సింహ గారి మీటింగ్ సందర్భంగా కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్టు ని బయటకు నెట్టివేయడం %దీజ్రీూ% సంగారెడ్డి జిల్లా శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి ఘటనలు బీజేపీ సహించదని నిజాలను నిర్భయంగా చెప్పేందుకు జర్నలిస్టు లు కృషి చేస్తారని అలాంటిది వారిపై సాక్ష్యాత్తు మంత్రి గారి పర్యటనలో దాడి జరగడం బాధాకరమన్నారు.

# PDSU ఉద్యమ నేత జలగం

## కామ్రేడ్ సోమశేఖర్ స్థూపావిష్కరణ సభ

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 07**



చిన్నవంగర గ్రామంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ నేత కామ్రేడ్ జలగం శేఖర్ స్థూప ఆవిష్కరణ సభ జరిగింది , దళిత పీడిత, కార్మిక ,కర్షక ,విద్యార్థుల, బహుజనుల హక్కులకై పోరాడి ఎన్నో సమస్యలు పరిష్కరించిన గొప్ప ఉద్యమ నాయకుడు జలగం శేఖర్ గారు అదేవిధంగా తన గ్రామ అభివృద్ధికై తన అమ్మ గారైన లక్ష్మిని సర్పంచ్ గా నిలబెట్టి చిన్న వంగర రూపురేఖలను మార్చిన ఉద్యమ నాయకుడు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు బుద్ధ బిక్షమయ్య ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు మాజీ మాజీ జెడ్పిటిసి తొర్రూర్ శ్రీ మంగళపల్లి సబిత శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పెదవంగర ,శ్రీమతి ఈదుల రాజేశ్వరి ఐలయ్య, మాజీ ఎంపీపీ పెదవంగర శ్రీమతి ఎర్ర సబిత వెంకన్న, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సోమారపు ఐలయ్య, గ్రామ మాజీ ఎంపిటిసి సౌజన్య నగేష్, బందు నారాయణ, అందె యాకయ్య, ఎడెల్లి సోమశేఖర్, సిరి శ్రీనివాస్, స్కైలాబ్ బాబు , కుటుంబ సభ్యులు అమ్మ లక్ష్మి,బార్య సునీత,సోదరుడు జలగం నాగమణి చంద్రశేఖర్, సోదరి ఉపేంద్ర, కుమారులు , మరియు చిన్ననాటి స్నేహితులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి




తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 07
మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని 10వ వార్డులో టీయుఎఫ్ఐడిసి నిధుల నుండి మంజూరైన రూ.15 లక్షలతో గ్రావెల్ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించారని,రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. తొర్రూర్ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. తొర్రూర్ లో చేపడుతున్న అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు సరిగ్గా లేకుంటే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో తొర్రూరు రూపురేఖలు మారుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,గంజి విజయపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాపు రెడ్డి,వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, నర్కూటి గజానంద్, కొలుపుల శంకర్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కిషన్ యాదవ్, గుండాల నర్సయ్య,తూనం శ్రావణ్, ముద్దసాని సురేష్,వరప్రసాద్, బందారు వెంకన్న, వెన్నం సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు..

## - తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుక్కల నాగరాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( సదాశివపేట టౌన్ ) డిసెంబర్ 7
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68.వ, వర్ధంతి సందర్భంగా సదాశివపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలతో నివాళులర్పించిన తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుక్కల నాగరాజు. ఈ సందర్భంగా సుక్కల నాగరాజు మాట్లాడుతు డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ ఎన్నో త్యాగాలతో తన కుటుంబ సభ్యులను కోల్పోయి త్యాగాలతో వ్రాయబడ్డ రాజ్యాంగం అన్నారు. ఈ కార్యక్రమం లో కిష్టపురం రాజు, ఎమ్ఎస్పి మండల అధ్యక్షులు కోలుకుండే మోహన్, మారేపల్లి రమేష్, నిజాంపురం మాణిక్, మారేపల్లి సాయి కుమార్, మారేపల్లి మల్లేశం, సూర్జ రాజు, తుడుం సతీష్, దేవరాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల కార్యదర్శిగా బీరెల్లి కార్తీక్

నేటి ఫోకస్ న్యూస్,బోనకల్లు మాగి ముఖేష్:
ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ యూత్ ఎన్నికలలో మధిర నియోజకవర్గం బోనకల్ మండల యూత్ కార్యదర్శిగా బీరెల్లి కార్తీక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గా తనపై ఉన్న నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూన్నానన్నారు.నాకు అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కకి,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ కి బోనకల్లు మండల అధ్యక్షులు గాలి దుర్గారావు కి,మండల సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు,రమకి కర్నాటి రామకోటేశ్వర రావు కి, బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు కి, యూత్ నాయకులు బిపి నాయక్ కి, నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మండల యూత్ కార్యదర్శి బీరెల్లి కార్తీక్ మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు ప్రజల బాగోగుల కొరకు నా వంతుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి యొక్క సహాయ సహకారాలతో పరిష్కరించే విధం గా కృషి చేస్తానని హామీ తెలిపారు. మరియు దీం తో తను గెలుపొందటానికి సహకరించిన యువకు లకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# మరో గురువాయణం పుస్తకం ఆవిష్కరించారు

## గురువారెడ్డి ఎంతోమందికి ఆదర్శం: జెడి లక్ష్మీనారాయణ.



ఫోకస్ న్యూస్, బేగంపేట్ కంటోన్మెంట్ డిసెంబర్ 07:
సన్ షైన్ కిమ్స్ ఆస్పత్రి ఎండి గురువారెడ్డి స్వీయ అనుభవాల నేపథ్యంలో రాసిన మరో గురువాయణం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. శనివారం బేగంపేట్ లోని సన్ షైన్ కిమ్స్ హాస్పిటల్ లో శాంతా వసంత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శాంత వసంత ట్రస్ట్ చైర్మన్ వరప్రసాద్ రెడ్డి, నవల రచయిత యండమూరి వీరేంద్రనాథ్, కిమ్స్ ఆస్పత్రి ఎండి భాస్కరరావు చేతుల మీదుగా మరో గురువాయణం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిబిఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ, సినీ నటుడు ఆదిత్య, అశోక్ తేజ, హాస్య నటుడు గుండు సుదర్శన్ తోపాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ... పుస్తకాలు రాయడం అంటే తనకి ఎంతో ఇష్టమని తన సొంత అనుభవాల సంకల్పంతో పాటు రచయితల సంకలనం మూలంగా తనకు నచ్చిన మెచ్చిన అంశాలను పుస్తకంలో పొందుపరిచినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పుస్తకాలు రాసేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని అంశాలతో పాటు వైద్యులు ఎదుర్కొంటున్న సవాళ్లను సమాజ స్థితిగతుల విషయంలో పుస్తకంలో అనేక అంశాలను చేర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ప్రముఖులు హాజరయ్యారు.

# కుల మతాలకు అతీతంగా అయ్యప్ప స్వామిని పూజిస్తారు

## మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి



ఫోకస్ న్యూస్, అల్వాల్ కంటోన్మెంట్ డిసెంబర్ 07:
భక్తిశ్రద్ధలతో నిష్ట నియమాలతో దేవుళ్లను పూజిస్తే ఎంతో ప్రశాంతత కలుగుతుందని, మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం రైల్వే గేట్ వద్ద శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ మహ పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం అయ్యప్ప మాలలు ధరించే యువకుల సంఖ్య గణనీయంగా పెరగడం, యువకుల్లో ఆధ్యాత్మికత భావాలు రావడం దేశ ఔనత్యాన్ని పెంచుతుందని, ఎక్కడ అయ్యప్ప పూజలు జరిగినా అక్కడ కులమతాలకతీతంగా స్థానికులు పాల్గొనడం భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యం.బి.సి. డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, అల్వాల్ కార్పొరేటర్ విజయశాంతి రెడ్డి, బిఆర్ఎస్ నేతలు డొలి రమేష్,ఢిల్లీ పరమేష్, శరణ్, గిరి, అయ్యప్ప స్వాములు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# CMRF చెక్కులు పంపిణీ

సదాశివపేట( టౌన్ ) డిసెంబర్ 7



సదాశివపేట పట్టణం మరియు మండలానికి చెందిన CMRF చెక్కులను సదాశివపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు...

**మొత్తం 25 చెక్కులు, విలువ 7,17,500=00**

CMRF అందచేయటంలో కృషి చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, కౌన్సిలర్లు మోబిన్ ఇంద్రమోహన్ గౌడ్ సాతాని శ్రీశైలం కోడూరు అంజన్న 19వ వార్డు ఇంచార్జ్ బరాడి శివ తాజా మాజీ ఎంపిటిసిలు అల్లం లలిత అహ్మద్ తాజా మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి సత్యం సలావుద్దీన్ రాములు పార్టీ నాయకులు, పట్టణ మండల,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం.. ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి .. పరమేశ్వర్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:
ముఖ్యమంత్రి సీఎం సహాయ నిధి పేదల పాలిట వరమని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మందమూల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన వెంకట రాములు అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆస్పత్రిలో అత్యవసర నిమిత్తం చికిత్స అందించాలని నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ తెలియజేయడంతో.. వెంటనే స్పందించిన మందమూల పరమేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబానికి అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ఓసి ద్వారా రూ.?6,0000 వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.